

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి : కమిషనర్

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నగర పాలక సంస్థ పరిధిలోని దీర్ఘకాలిక పన్నుల బకాయిలతో పాటు ఇంటి పన్ను, కొళాయి, డ్రైనేజీ, పన్నుల వసూళ్లను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూశాఖ సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా కొన్ని అసెస్మెంట్ నెంబర్ల బకాయిలు ఎందుకు వసూళ్లు కావడంలేదని, భారీ బకాయిలకు సంభందించిన కారణాలను వివరించాలని అధికారులను ప్రశ్నించారు. వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. ట్రైనీ కలెక్టర్ సంజనా సింహా, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

రైల్వేస్టేషన్ల ప్రయివేటీకరణ సరికాదు

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సరళీకరణ ఆర్థిక విధానాల అమలు పేరుతో కేంద్ర ప్రభుత్వ రంగాలన్నింటినీ ఒకొక్కటిగా ప్రయివేటీకరణ పేరుతో కుబేరులకు ధారాదత్తం చేస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ పేర్కొన్నారు. సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7,8 ఏళ్ల కాలంలో భారత దేశంలో ప్రయివేటీకరణచేయడం ఎక్కువైం దన్నారు. అందులో భాగంగా పెద్ద సంఖ్యలో (12లక్షలా 80 వేల మంది) ఉద్యోగులున్న రైల్వేశాఖను గడిచిన 4,5 ఏళ్ల కాలంలో నిర్వీర్యం చేసిందన్నారు. అందులో భాగంగా రైల్వే లైన్లు, రైల్వే స్టేషన్లును ఒక పథకం ప్రకారం ప్రయివేటు వారికి అమ్మాలన్న ఆలోచన చేశారన్నారు. ఎపిలో తిరుపతి, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్టణం రైల్వే స్టేషన్లను కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. సామాన్య మానవునికి అత్యంత చౌకగా ప్రయాణ సౌకర్యం కలిగింది ఒక్క రైల్వే శాఖ మాత్రమే అన్నారు. నెల్లూరు నుంచి చెన్నయికి కేవలం రూ.60, రూ 70ల టికెట్‌తో రైల్వేలో ప్రయాణం చేయవచ్చన్నారు. అప్‌గ్రేడ్ అన్న పేరుతో కొత్తకొత్త విధానాలను తీసుకొచ్చి ఎసి బోగీల సంఖ్య పెంచి జనరల్ బోగీలను తగ్గించి రైళ్లలో సామాన్య ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులో లేకుండా చేసిందన్నారు. జిల్లాలోని బిట్రగుంటలో ఎంతో చరిత్ర కలిగి ఉన్న , పురాతనమైన లోకోషెడ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజలందరూ ఆలోచన చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైల్వే స్టేషన్లను, రైళ్లు, రైల్వేలైన్లు, సిగ్నలింగ్ వ్యవస్థ, చివరకు పట్టాలను సైతం అమ్మే పరిస్థితి భారత దేశంలో నెలకొందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తన ఆలోచన మానుకోకపోతే రైల్వే ప్రయివేటీకణను వ్యతిరేకిస్తూ సిఐటియు భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వర్గ సభ్యులు కత్తిశ్రీనివాసులు, ఎం.సుధాకర్, ఆర్ శ్రీనివాసులు, బి.రాంబాబు, నాయకులు పి.నాగూర్, సుబ్బారెడ్డి, జాలా లక్ష్మయ్య , పి.మురళీ ఉన్నారు.

నూతన భవనాలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

నూతన భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉలవపాడు

ఉలవపాడు మండల పరిధిలో పలు నూతన భవనాలను గురువారం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఎల్ రాజు పాలెం లో మామిడి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కలెక్షన్ సెంటర్ సోలార్ కోల్డ్ రూమును, కరేడు పంచాయతీ పరిధిలోని రెండువ సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రాలను మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ, ఎంపీపీ వాయాల మస్తానమ్మ, సర్పంచి చేవూరు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచి తెడ్డు శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, వైసిపి నాయకులు రామాలసింగారెడ్డి, కే మాలకొండ రెడ్డి, పరంధామ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నన్ను పోతురాజు ఉన్నారు.

25న వైద్యుల రాక

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక మాగుంట విగ్రహం సెంటర్ సమీపంలోని చెన్నయ్ వైద్యశాలల ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌లో శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు చెన్నయ్‌కి చెందిన ప్రముఖ వైద్యులు అందుబాటులో ఉంటారని, వారి సేవలను జిల్లా వాసులు వినియోగించుకోవాలని సెంటర్ సిఎండి రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9399999951 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

మిరప మొక్కలకు ముప్పు

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలో ఇటీవల మిరప సాగు చేపట్టిన రైతులకి వర్షం ముప్పుగా మారిందని మిరప సాగు చేసిన రైతులు తెలిపారు. మండలంలోని పూరేటిపల్లి ,కొత్తపేట, గుడ్లూరు తదితర గ్రామాల్లో రైతులు మిరప సాగు చేపట్టారు. 100 మిరప మొక్కలు రూ. 150 ఖరీదు పెట్టి కొనుగోలు చేశారు. ఎకరానికి 1000 నుంచి 1500 మొక్కలు నాటారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా వర్షం పడటంతో మిరప పొలంలో నీరు నిలిచిపోవడంతో మిరప పైరుకి వర్షపు నీరు ముప్పుగా మారింది. మరో వైపు ప్రస్తుతం కురిసిన వర్షాలు వలన పండ్లు, కూరగాయల సాగుకు అనుకూలంగా ఉందని రైతు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 27వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో గురువారం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి పలు అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. డివిజన్‌లోని రిత్విక్ లేఔట్‌లో రూ. 76 లక్షల నిధులతో పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. డివిజన్‌లోని రిత్విక్ లేఔట్ లోని వాటర్ ట్యాంక్ సమీపంలో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతిజయవర్ధన్, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, 27వ డివిజన్ ఇన్‌ఛార్జి సన్నపురెడ్డి వెంకట సుబ్బారెడ్డి, నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు టీవీఎస్ కమల్ తదితరులతో కలిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివద్ధి చేసి మొదటి స్థానంలో నిలబెడతా మన్నారు. పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, కార్పొరేటర్స్ తాళ్లూరు అవినాష్, డాక్టర్ షేక్ సత్తార్, కో ఆప్షన్స్ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, సయ్యద్ మొబీనా, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

హమాలీల సమస్యలు పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలానీ ఖాన్ కోరారు. జిల్లా పౌరసరఫరాల శాఖా కార్యాలయంలో ఎఐటి యుసి ఆధ్వర్యంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా మేనేజర్ పి.వి .నరసిం హరావును గురువారం కలిసి అభినందనలు తెలపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖలో పనిచేస్తున్న హమాలీలందరూ 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వారందరికీ ఇ.ఎస్.ఐ , గుర్తింపు కార్డులు లతోపాటు , హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. యూనిఫాం కుట్టుకూలీ డబ్బులు సకాలంలో వచ్చేలా అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయాలని కోరారు. హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలిచర్ల పెంచలయ్య , పొదిలి పెంచలయ్య , ఉపాధ్యక్షులు కంచర్ల ప్రసాద్ , పి.మాధవ్ లు పాల్గొన్నారు.

విద్యార్థినులకు బహుమతులు

కందుకూరు : సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 29న శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన "ఆచార్య దేవోభవ" వ్యాసరచన పోటీల్లో సిద్ధార్థ ఉన్నత పాఠశాల విద్యార్థినులు, ధతి 9 వతరగతి ఇంగ్లీష్ విభాగం లో బహుమతి సాధించింది. ద్వితీయ బహుమతి, శ్రీవల్లి 8 వ తరగతి తెలుగు విభాగంలో తతీయ బహుమతి పొందారు. పాఠశాల కరస్పాండెంట్. జి. రామారావు , ప్రధానో పాధ్యా యులు ,టి. హరిబాబు బహుమతి పొందిన విద్యార్థినులు ను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న రామారావు

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం
రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుకు గురువారం నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ ప్రస్తుత సంవత్సరానికి అక్రిడిటేషన్ కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి స్థలాలను అందించేందుకు ప్రభుత్వం జిఒ నెంబర్ 535 ద్వారా వీలు కల్పించిందన్నారు. అర్హులైన జర్నలిస్టులు ఇళ్ల స్థలాల మంజూరు కోసం తమ వివరాలను http:ipr.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. 45 రోజుల్లోగా (2024 జనవరి 6వ తేదీ వరకు) పైన వెబ్‌సైట్ లో జర్నలిస్టులు సంబంధిత వివరాలతో ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తును సమర్పించాలన్నారు. అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇళ్ల స్థలం విలువలో 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుం దన్నారు. అర్హులైన అక్రిడిటేడెట్ జర్నలిస్టులందరూ నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను గుర్తించి ఇస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

బ్యాంకు ఖాతా వివరాలు అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్తు సర్వీసులకు సంబంధించిన నగదు బదిలీ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హత కలిగిన రైతాంగం తమకు సంబంధించిన బ్యాంకు ఖాతా వివరాలను ఆన్‌లైన్‌లో ఈ నెల 27వ తేదిలోగా పొందుపరచాలని జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక విద్యుత్తు భవన్ నుంచి వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం పై టెలి కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ ,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి - సైదాపురం :మండల కేంద్రమైన సైదాపురంలో గురువారం మండల వ్యవసాయ అధికారిణి హైమావతి ఆధ్వర్యంలో రైతులకు ఆరు తడి పంటలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటకు ప్రత్యామ్నాయంగా రైతులు పెసర, వేరుశెనగ,నువ్వులు వంటి ఇతర పంటలను పండిస్తే లాభాలు పొందొచ్చని సూచించారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రైతులు నీటియాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వి.వి శిరీష రాణి సూచించారు. గురువారం తోటపల్లిగూడూరు మండలంలోని వరిగొండ-బిట్ 1, బిట్-2, పోట్లపూడి రైతు భరోసా కేంద్రాలలో నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఆమె మాట్లాడుతూ వరిలో నీటి యాజమాన్యం, నారుమడి యాజమాన్యం, ప్రధాన పొలం తయారీ విధానాలను పాటించాల న్నారు. రైతులు డిసెంబర్ 15వ తేదీ లోపల నారు పోసుకోవాలని శిరీష రాణి సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి జానా విజయమ్మ, ఏఈవో ప్రసన్న, విఏఎలు ఎస్. ఝాన్సీ, జి. సుమంత్, బ్యాంకు సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్‌కు చెందిన వెంగళరావునగర్, ఎన్.బి.టి కాలనీలకు చెందిన స్థానికులు ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా తెలుగుదేశం, జనసేన కూటమికి అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్నేపల్లి రఘు, టిడిపి నాయకులు శైలేంద్ర బాబు, తోట సునీల్, పట్నం అరుణ మ్మ, గోపి, ఖాదర్ బాషా, జహీర్, గౌస్, షరీఫ్, రాము, శివ, ఫయాజ్, కరీమ్, జిలాని, ఆఫ్జల్, శ్రీకుమార్, తేజ, ఖాజావల్లి, అబ్దుల్ కలామ్, కామాక్షి, నసీమ్, ప్రమీల, షేక్ మస్తాన్, జిలాని, ఖాదర్ బాషా, అబ్దుల్లా, సంధాని, ప్రసాద్, జంగ్లీ బాషా, కౌసర్, కళ, రఫీ, బాబు, సల్మాన్, సందని, కష్ణ, మనోజ్, వినోద్, హరికష్ణ, వసీం, జమీర్, ఖాదర్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు :కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రోవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా శాఖవరపు వేణుగోపాల్, కార్యదర్శిగా గోరంట్ల శేష య్యలను ఎన్నుకున్నట్లు కమిటీ సర్వసభ్యులందరూ ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో గురువారం బుజబుజనెల్లూరు ప్రాంతంలోని పిఎంపి కార్యాలయంలో సిపిఅండ్ పిహెచ్‌పిడబ్ల్యూఎ అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, కార్యదర్శి గోరంట్ల శేషయ్య మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బుధవారం నగరంలో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశం నందు రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి విబిటి రాజు సమక్షంలో ఎన్నిక జరిగిందన్నారు. ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది సైతం తమ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన డాక్టర్లకు, అతిథులకు, కార్యవర్గ సభ్యులకు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గత 60 సంవత్సరాల నుండి పీఎంపీ అసోసియేషన్ దేశస్థాయిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో, కొండకోనల్లో, పల్లెల్లో, సముద్ర తీర ప్రాంతంలో కూడా ప్రాథమిక వైద్య సేవలందిస్తుందనీ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకువెళుతుందనీ, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని పి.హెచ్.పి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు.

'కులగణన'పై శిక్షణ

ప్రజాశక్తి - కలువాయి : కలువాయి మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో 3 రోజులు కుల గణన సర్వే పై గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్ లకు శిక్షణ జరిగింది. మండలం లోని 15 గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలంటీర్ శిక్షణ ఇచ్చారు. మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగింది. తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీఓ గోవర్ధన్, ఎం ఈ ఓ శేషు గిరి, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్ లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు అర్బన్ పరిధిలోని గుర్రంవారిపాలెం సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కారక్రమం నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షతన గురువారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలు వద్దకు సంపూర్ణంగా చేరాలనే ఆశయం తోనే కుల గణనం చేపట్టారన్నారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ వైసిపి అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడారు. ముందుగా సచివాలయం లో జరిగిన అభివద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందిన సంక్షేమాని వివరించే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గుర్రంవారిపాలెం బావి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జెండాను అధ్యక్షుడు షేక్ రఫీ ఆవిష్కరణ చేశారు. క్లస్టర్ 19 లో డోర్ టు డోర్ సందర్శించి ప్రజాతీర్పు సేకరించారు. ఒక బోర్డ్ డైరెక్టర్ షేక్ సందాని, కష్ణ బలిజ సంఘం డైరెక్టర్ పాశం కుమారి, కొండయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పకర్దీన్ ఆలీ అహ్మద్ యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి సచివాలయం కన్వీనర్లు షేక్ మస్తాన్ భాష, దేవరకొండ మల్లేశ్వరి అడ్మిన్ సెక్రటరీ కిషోర్ వైసిపి నేతలు షేక్ మస్తాన్ బాషా సచివాలయ కన్వీనర్, షేక్ మస్తాన్ వలీ ఉన్నారు.

జిఒ నెంబర్ 90 విడుదలపై హర్షం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అపుస్మా సభ్యులు సిద్ధార్థ స్కూల్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 90 పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిఎం జగన్మోహన్ రెడ్డికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకి ధన్యవాదాలు తెలిపారు. ఆ జిఒ అనేక పాఠశాలకు సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ రాంచంద్రారెడ్డికి, నెల్లూరు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి, ఎంఎల్‌సి కల్పలతకి, రాష్ట్ర నాయకులు తులసి, ఎంవి రావు , శర్మ, సుబ్బారెడ్డిల్లకు కందుకూరు అపుస్మా అధ్యక్షులు నల్లూరి కష్ణమూర్తి ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సంయుక్త కార్యదర్శి గటమనేని హరి బాబు, కార్యదర్శి కె. సాయిబాబా, ఒరుగంటి శివరామయ్య, జి రామారావు మర్రిరెడ్డి, చంద్ర మౌళి,పాలడుగు శ్రీనివాసులు ,అభ్యుదయ స్కూల్ కలగారెడ్డి ఉన్నారు.

ఆడిటోరియానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -కందుకూరు :మండలంలోని చేవూరు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు దేవళ్ళ భాస్కరరావు ఆయన కుమార్తె ఐశ్వర్య జ్ఞాపకార్థం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ ఆడిటోరియం నిర్మించ బోతున్నారు. భాస్కరరావు ఆహ్వానం మేరకు గురువారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు భాస్కరరావు అందించిన పుస్తకాలు, పెన్నులను నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు చేస్తున్న సేవలను తెలుసుకుని ఇంటూరి నాగేశ్వరరావు ఆయనను అభి నందించారు.

టిడిపి,జనసేన నాయకుల పరిచయ కార్యక్రమం

నియోజకవర్గ వ్యాప్తంగా అక్కడికి వచ్చిన జనసేన నాయకులు కార్యకర్తలు ఒక్కొక్కరిని ఇంటూరి నాగేశ్వరావు కి భాస్కర్ రావు పరిచయం చేశారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, రెండు పార్టీలు సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని నాగేశ్వరరావు అన్నారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, టిడిపి నాయకులు పొట్టేళ్ల మురళి, ఇరువురి ఉపేంద్ర, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టెం ప్రసాద్, జిల్లా కార్యదర్శి చలపతి రాంబాబు, జిల్లా కార్యదర్శి ముత్యాల కల్యాణ్ ఉన్నారు.

ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు పట్టణంలోని 25వ వార్డు కొత్తకు మ్మరిపాలెంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో ఓవైపు తడుస్తూనే, నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి పార్టీ మినీమేనిఫెస్టో లోని పథకాలను వివరించారు. బురద, వర్షపునీరు, మురుగునీరు కలిసిపోయి అస్తవ్యస్తంగా తయారైన రోడ్లలో తిరుగుతూ, స్థానికుల సాధక బాధలు తెలుసుకున్న న్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో వేసిన సిమెంటు రోడ్లు, నిర్మించిన కాలువలు తప్ప ఈ ప్రభుత్వంలో అభివద్ధి ఏమీలేదని నాగేశ్వరరావుకు స్థానికులు వివరించారు. రానున్న ఎన్నికల్లో కందుకూరులో తనను ఆశీర్వదించి, గెలిపించాలని నాగేశ్వరరావు స్థానికులను అభ్యర్థించారు. వార్డులోని పలువురు సీనియర్ టిడిపి నాయకులని పరామర్శించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ధామా మల్లేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, నాయకులు పెంట్రాల సుబ్బారావు, గొంది మాధవరావు, గుర్రం మల్లికార్జున, దామా రాంబాబు, వెంకటసుబ్బయ్య, కొమ్మి వెంకటేశ్వర్లు, మురకొండ రామారావు, అబ్బూరి ప్రసాద్, గుట్లపల్లి వీరబాబు, నవులూరి మాలకొండయ్య, చిట్టాబత్తిని మాలకొండయ్య, గొంది హరికష్ణ పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య ఉన్నారు.

ఎన్నికల విధుల పర్యవేక్షణకు
నోడల్ అధికారుల నియామకం

ప్రజాశక్తి-నెల్లూరు :రానున్న ఎన్నికల విధుల పర్యవేక్షణకు సంబంధించి 17 మంది నోడల్ అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఎం.హరినారాయణన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024లో జరగనున్న లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో వివిధ అంశాలలో సమర్ధవంతంగా ఎన్నికల విధుల పర్యవేక్షణకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలు(స్వీప్) నిర్వహణకు నోడల్ అధికారిగా జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నియమించారు. మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా విద్యా శాఖాధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, ఎన్ఐసి జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారులను నియమించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రభుత్వ ఐ.టి.ఐ. ఆధ్వర్యంలో పిఎంకెవివై పథకము ద్వారా యువతి, యువకులకు 18 ఏళ్ల నిండి, పదో తరగతి ఆపైన అర్హత గల నిరు ద్యోగులకు మూడు నెలల పాటు అసోషియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) ఉచిత శిక్షణ కోర్సు డిసెంబర్ మొదటి వారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వఐ .టి.ఐ., కందుకూరు ప్రిన్సిపాల్ జె.హెచ్. హర్షవర్ధన్ తెలిపారు. వివరాలకు 8185955585, 9182491072, 9177460894 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

సచివాలయం వెలవెల

సమయపాలన పాటించని సిబ్బంది

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంతో వారి కోసం పడిగాపులు గాచిన ప్రజల ఉదంతమిది. మండలంలోని కోడూరు బిట్-1 సచివాలయ సిబ్బంది గురువారం మూకుమ్మడిగా విధులకు డుమ్మా కొట్టారు. మధ్యాహ్నం 12 గంటల వరకు అయినా కూడా విధులకు హాజరు కాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.కొందరు అర్జీదారులు సిబ్బందికి ఫోన్ చేశారు. అయినా సచి వాలయం సిబ్బంది నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం. ఆ సచివాలయ సిబ్బంది ప్రతిరోజు 11- 12 గంటల మధ్య విధులకు హాజరువు తున్నట్లు తెలిసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న కోడూరు బిట్-1 సచివాలయం సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : సోమిరెడ్డి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకం సాగిస్తోందని, వాటిని ప్రజల్లో ఎండగట్టాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని వెంకన్నపా లెం గ్రామంలో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం జరిగింది. టిడిపి అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన పరమ దరిద్రంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనను ఛీ కొడుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం పాలకులు జగన్ మళ్లీ ఎందుకు కావాలంటున్నారో అర్థం కావడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదిం చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర టిడి పి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, రైతు నేత రా ధాకష్ణమనాయుడు, స్థానిక టిడిపి నేతలు కొం డూరు వెంకటం మణయ్య, రామకష్ణ, చింత సీ తారామయ్య, చింతా సుమన్, చుక్క మల్లికార్జు న నాయుడు, చావా కోటయ్య నాయుడు, జి మో హన్, కుమార్ ఊటుకూరు అవినాష్, ఊ టుకూరు శ్రీనివాసులు ఉన్నారు.

మాట్లాడుతున్న సోమిరెడ్డి

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని కనిగిరి రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తుల భోజనశాల నిర్మాణానికి టిడిపి నాయకులు కోటపాటి జనార్ధన్ రావు 101116 రూపాయలు గురువారం అయ్యప్ప దేవస్థాన కమిటీ సభ్యులకు అందించారు. ఈ ఏడాది వర్షాలు సమద్ధిగా కురిసి రైతులు ఆనందంగా ఉండాలని ప్రజలు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడు కున్నారు. దేవస్థానం గురుస్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు, ఎన్ మురళి, దాసరి శ్రీను, కాటా చెంచురామయ్య, ఉన్నం వీరాస్వామి, మాదాల వెంకటేశ్వర్లు ఉన్నారు.

విరాళం అందజేస్తున్న కోటపాటి జనార్ధనరావు

నిలిచిన నీటి సరఫరా

ప్రజాశక్తి -కలువాయి : మండలం లోని నూకనపల్లి పంచాయతీ లో బీసీ కాలనీలో 50 కుటుంబాలు నివసిస్తున్నాయి. సొంత డబ్బులు లతో బోర్లు వేస్తుకున్నారు. బోర్లలో నీరు రావడం ఆగిపోయింది.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులాయిల్లో చుక్క నీరు రావడం లేదు. దీంతో బీసీ కాలనికి నీరు ఇవ్వాలని మహిళలు ఎంపిడిఒ గోవర్ధన్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని తూర్పు చెరువుపల్లి గ్రామంలో సచివాలయ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి జగనే కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పేర్నంపాటి పెద్ద మౌలాలి మాజీ ఎంపిపి డైరెక్టర్ దాసరి ఎర్ర ఓబయ్య మాట్లాడుతూ గ్రామ గ్రామాన సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల వద్దకు పాలనను చేర్చి జగన్మోహన్ రెడ్డి సామాజిక సాధికారతకు శ్రీకారం చుట్టారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేసి జగన్మోహన్ రెడ్డి సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ తలరాతలు మారాలన్నా వారి బిడ్డల భవిష్యత్తు బాగుండాలన్నా మరోసారి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ప్రజలు సియంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల ప్రజలు తమను ఏపీలో కలపండి అని కోరుకునే స్థాయికి జగన్మోహన్ రెడ్డి పాలన చేరిందన్నారు. పేద బతుకులు మారాలన్నా అంబేద్కర్ ఇజం అమలు కావాలన్నా తిరిగి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికలలో 175 స్థానాలకు 175 స్థానాలు వైసీపీ ఖాతాలో చేరనున్నాయన్నారు. కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి సికిందర్, ఎంఎల్ఓ నారాయణరాజు, మాజీ ఎంపిపి చైర్మన్ ఆలీ అహ్మద్, కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, బొల్లా మురళి, దిలీప్ కుమార్, ఎర్రమల ప్రభాకర్ రెడ్డి, సేసం నాగభూషణం, వెంకటరత్నం, తాతపూడి అభిసలం, తదితరులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మళ్లీ జగనే సిఎం కావాలి

ప్రజాశక్తి-వింజమూరు: దేశంలో ఎక్కడా లేని సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత ముఖ్యమంత్రిగా కొనసాగాలని జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య అన్నారు. ఆయన గురువారం పెద్దపాలెం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఏ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి సచివాలయంలో సంక్షేమ పథకాల ప్లకార్డులను ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి రాష్ట్రంలోని ప్రజలందరూ స్వాగతిస్తూ మళ్లీ జగన్మోహన్ రెడ్డి కావాలని కోరుకుంటున్నారు.పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా సుపరిపాలన చేస్తూ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్న జగన్మోహన్ రెడ్డి రానున్న రోజుల్లో తిరిగి అధికారం చేపట్టడం ఖాయం అన్నారు. ప్రతి ఒక్కరికీ అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ నవీన్ రెడ్డి, సర్పంచ్ మేకల సునీత పోలయ్యవైసిపి నాయకులు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రక్షణ కరువు

ప్రజాశక్తి-కావలి: జగనన్న లేఅవుట్లలో చిన్నపాటి వర్షానికే ఇల్లు కూలిపోతే ప్రజల ప్రాణాలకు రక్షణ లేకపోతే ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించకూడదా? అని మాలేపాటి సుబ్బా నాయుడు ఎం.ఎల్.ఎ ను ప్రశ్నించారు.కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ.. ఈనెల 28వ తేదీన "చలో దామవరం" కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ కార్యక్రమాన్ని పార్టీ కుటుంబ సభ్యులందరూ దిగ్విజయం చేయాలని కోరారు. జగనన్న కాలనీలో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి ఇల్లు కూలిపోతే ప్రతిపక్షాలు విమర్శ చేయకూడదా..? అంటూ ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నించారు.మనిషి గట్టిగా నెడితే పడిపోయే ఇలాంటి ఇళ్లల్లో రేపు పేద ప్రజలు నివాసం ఉంటే వారి ప్రాణాలకు రక్షణఉంటుందా?అని ప్రశ్నించారు.గడప గడపకు తిరిగుతూ ఎం.ఎల్.ఎ ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రజలకుఅబద్దాలు చెప్తున్నారని, జగనన్న ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవినీతిని బయటకు లాగి, అవినీతికి కారణమైన వారికి శిక్ష పడే విధంగా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగాకావలిరాజకీయాలపై పలు ఊహాగానాలు ఉన్నా యంటూ పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెబుతూ... అధిష్టానం నిర్ణయం మేరకే ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తున్నానని, ఇన్చార్జి అంటే అర్థం పోటీ చేసేది కూడా నేనే!అంటూ ధీమా వ్యక్తం చేశారు. లేనిపోని సందేహాలకు తావు లేకుండా తెలుగుదేశం, జనసేన పార్టీల ఐక్యతతో కావలిలో భారీ మెజారిటీ సాధిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మొగిలి కల్లయ్య, బొట్లగుంట శ్రీహరి నాయుడు, రమేష్,దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

ఉపాధ్యాయులకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి: స్థానిక నార్త్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఉపాధ్యాయులను మండల విద్యాధికారులు షేక్ మస్తాన్‌వలి తోట శ్రీనివాసులు అభినందించారు. మండల పరిధిలోని ఉదయగిరి నార్త్ కొర్రపల్లి ప్రాథమిక పాఠశాలను వారు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలను తరగతుల వారిగా పరిశీలించి తరగతులు మిన్నగా విద్యార్థుల నైపుణ్యా సామర్థ్యాలు ఉండడంతో వారిని అభినందించారు. అనంతరం మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ భోజన రుచిని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు సంతప్తి వ్యక్తపరచడం తో నిర్వాహలను విద్యార్థులను అభినందించారు. రాగి జావను కూడా రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది అత్యంత విలువైనదని దీనిని దష్టిలో పెట్టుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు నమోదు చేసువాలని తహశీల్దార్ ఎం. పద్మజ అన్నారు. స్థానిక నేతాజీనగర్లోని వైకేఆర్అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు ఓటు నమోదు అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వారి వారి పరిధిలో ఉన్న పోలింగ్ బూత్‌లలో గానీ సంబంధిత బూత్ లెవల్ అధికారి వద్ద ఫామ్-రాజ తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఓటు నమోదు ప్రక్రియ డిసెంబర్ 9వ తేది వరకు కొనసాగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం. మధుసూదనరావు పాల్గొన్నారు.

కులగణన పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-కోవూరు: మండలంలో ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించనున్న కులగణన కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేసేలా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం కులగణనపై సచివాలయ ఉద్యోగులకు, పంచాయతీ కార్యదర్శులకు, వలంటీర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కులగణన కార్యక్రమం గతంలో సంవత్సరాల క్రితం జరిగిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కుల గణనకు వెళ్లే సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి స్థితిగతులు, వాస్తవ పరిస్థితులను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎస్కె నాగూర్ వలి, ఎఎన్ఒ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీహరి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజాసంక్షేమమే సిఎం ధ్యేయమని ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం కరటంపాడు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తండ్రి వైఎస్సార్ ప్రారంభించిన సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని పథకాలను ప్రారంభించి ప్రతి ఒక్కరీ జీవన ప్రమాణాల మెరుగునకు కషి చేశారని, మెనిఫెస్టోను నిజమైన అర్థం చెప్పిన పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని తెలిపారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు అందచేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల పాలనలో ప్రజలకు ఏం చేశామనే ప్రజలం దరికి తెలియచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమ పాలనలో విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపె డుతున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు ఎంతగా అడ్డు పడ్డాయో ప్రజలందరికి తెలుసు నన్నారు. జగనన్న తెచ్చిన సంస్కరణల కారణంగా ఈరోజు మన రాష్ట్రం నుండి 10 మంది విద్యార్థులు అగ్రరాజ్యానికి వెళ్లి మన రాష్ట్ర సత్తా చాటారన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ముస్లిం మైనారిటిలకు నాలుగు శాతం రిజర్వేషన్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి పథకాలతో అప్పట్లో ప్రజలందరూ ఎంతో ఉన్నతస్థాయికి చేరారన్నారు. 2004లో ఆయన ప్రజారంజక పాలన చూసి 2009లోనూ ప్రజలను మహానేత ప్రభుత్వాన్ని ఆశీర్వదించారన్నారు. 2014లో అధికారం చేపట్టాక రాజధాని పేరుతో విజయవాడ దగ్గరే రాజధాని ఏర్పాటు చేస్తామంటూ రాష్ట్ర ప్రజల ఆశలన్నీ అక్కడే నిలిపివేశారని, రాష్ట్రాభివద్ధిని సైతం విస్మరించారని అన్నారు. 2019లో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కంటే మెరుగైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందచేసి వారి జీవన ప్రమాణాల మెరుగుకు కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం పార్టీ జెండాను నాయకులు, ప్రజాప్రతి నిధులతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణు గోపాల్ రెడ్డి, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, జెసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, సిండికేట్ ఫార్మర్స్ సొసైటి చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ కామాక్షయ్యనాయుడు, గడ్డంశ్రీనివాసులు రెడ్డి, రమేష్ నాయుడు ఏఓ శ్రీనివాసరావు, హజరత్ రెడ్డి, రఫీ, సయ్యద్ జమీర్ బాషా, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ఎస్‌సి, ఎస్‌టి చట్టాలను అమలు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులపై దాడులు అత్యాచారాలు, మానభంగాలు కొనసాగుతున్నాయని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరు నాగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని బస్టాండ్ సచివాలయం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ దళితుల హక్కుల సామాజిక ఆర్థిక భూ సమస్యల పరిష్కారం కోసం దేశ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల చేప ట్టడం జరిగింది ఈ ఆందోళన పోరా టాల్లో అనేకమంది దళితులు ప్రజాతంత్ర వాదులు , కార్మికులు మహిళలు యువకులు విద్యార్థు లు కలిసి రావాలని రాష్ట్రపతి ఇచ్చే అర్జీలో సంతకాలు చేయాలని పిలుపు నిచ్చారు. డిసెంబర్ 4వ తేదీ ఢిల్లీలో జరుగుతున్న ప్రదర్శన ధర్నాను జయప్రదం చేయాలన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేసేది . రిజర్వేషన్లు అమలు చేయకుండా అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. లౌకిక భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇటీవల మణిపూర్‌లో మనువాదుల చేతుల్లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడం యావత్ భారతాన్ని తలదించుకునేలా చేసిందన్నారు. అలాంటి వారిని ప్రధాన మంత్రి మోడీ వారిపై చర్యలు తీసుకోక పోవడం అత్యంత చోచనీయమన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ దేశంలో దళితుల హక్కులు అమలు పరచాలని మన ధర్మ శాస్త్రం అమలు చేయకూడదని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల పక్కదారి మళ్ళిం చకుండా దళితులకు ఇవ్వాలని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రెండు ఎకరాల పొలం ఇవ్వాలని , ఎస్సీ , ఎస్టిల పై దాడుల చేసే వారిని కఠినంగా శిక్షించాలి వీటన్నిటిపై వ్యతిరేకిస్తూ కెవిపిఎస్ అనేక ధర్నాలు పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గొర్రెపర్తి పెంచలయ్య , కెవిపిఎస్ మండల అధ్యక్షులు పేమల వెంకటయ్య సిపిఎం నాయకులు ఎం. నాగేంద్ర, కొండా లక్ష్మమ్మ , తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సనేకరణలో నాయకులు

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

టిడిపిపై వైసిపి విమర్శలు మానుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కరోనా కష్టకాలంలో అధికార పార్టీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ హేచరీల దగ్గర, పెద్ద కంపెనీల దగ్గర చందాలు సేకరించి ప్రజలకు సాయం అందిచారు తప్ప, ఎమ్మెల్యే తమ జేబులో నుంచి డబ్బులు తీసి ప్రజలకు ఏమీ ఇవ్వలేదని ఇందుకూరుపేట టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ళ వీరేంద్ర చౌదరి దుయ్యబట్టారు. గురువారం మండలంలోని ఇందుకూరుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావెళ్ల వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వైసీపీ నేత రాష్ట్ర పశుగణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్ మాట్లాడిన మాటలను ఆయన ఖండించారు. వరదల సమయంలో తమ పార్టీ నాయకులు అందుబాటులో లేరని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అసలు వరదలు రావడానికి కారణం కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ధనదాహమేనని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున గంగపట్నం గిరిజనులకు అందించిన రూ.5వేలు చెక్కుల విషయంలో టిడిపి నాయకులు స్వాహా చేశారు అనడం సిగ్గుచేటన్నారు. తాము బహిరంగ చర్చకు సిద్ధమని అది నిజమని నిరూపిస్తే అలా చేసిన నాయకులను పార్టీ నుంచి వెంటనే తప్పించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విషయ పరిజ్ఞానం లేని ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదన్నారు. వరదల సమయంలో ముదివర్తి పాలెం రాజు కాలనీ పూర్తిగా దెబ్బతిన్న ప్రాంతానికి మీ వంతు ఏం సాయం చేశారు అని ప్రశ్నించారు. మండలంలోని అన్ని వరద బాధిత ప్రాంతాలకు తాము తమ పార్టీ నాయకులు సొంత నిధులతో మొదటగా వెళ్లి వారికి కనీస అవసరాలు తీర్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. తాము సొంత నిధులతో ప్రజలకు సాయం చేశామని తెలిపారు. వరద బాధిత కుటుంబాల వద్దకు నేరుగా తమ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడును మండలానికి తీసుకొచ్చిన ఘనత మాకే దక్కుతుందన్నారు. అలా మీ జగన్ మోహన్ రెడ్డిని తీసుకు రాగలిగేరా అని ప్రశ్నించారు. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చొరవతో ముంపునకు గురైన గిరిజన కుటుంబాలకు రూ.5వేలు సాయం అందిస్తే తర్వాత మీ ఎమ్మెల్యే తూతూ మంత్రంగా 2000 రూపాయలు ఇచ్చారని అన్నారు. రైతుల సమస్య మీద తమ నాయకుడు పోలంరెడ్డి దినేష్ రెడ్డి పోరాడుతుంటే పగటివేషగాళ్లు తిరుగుతున్నారటడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2014 నుంచి 2019 వరకు ఒక్క ప్రజా సమస్యపై వైసీపీ నేతలు పోరాడిన దాఖలాలు లేవు అన్నారు. 2019కి ముందు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ట్రస్టు ఎక్కడికి వెళ్లిందని 2019 తర్వాతే ట్రస్టు ప్రజల్లోకి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. పెన్నాపోర్లు కట్టల విషయంలో, ఇసుక రవాణాలో కానీ వైసిపి నాయకులు ఎంత అవినీతికి పాలు పడ్డారో అని అందరికీ తెలుసననీ, ఒకరిని విమర్శించేముందు తమ తప్పులు తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు మాట్లాడుతూ కరోనా సమయంలో పెన్నా వరదల సమయంలో ఒక టిడిపి నాయకుడు కనపడలేదని వైసిపి నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. 2020 సంవత్సరంలో లాక్డౌన్ సమయంలో ముదివర్తిపాలెం లో ఇసుక రీచ్ పెట్టి ఇసుకను అక్రమంగా రవాణా చేయబోతే టిడిపి నాయకులు అడ్డుకున్న మాట వాస్తవం కాద అనీ ప్రశ్నించారు. సాక్షాత్తు మీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ప్రెస్ మీట్ లో లోకాయిత్ ఆర్డర్స్ ఉన్నమాట వాస్తవ మనీ అక్కడ రీచ్ ఏర్పాటు చేయడం లేదు అనడం నిజమా కాదా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో జూమ్ మ్యాప్ లో నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని అన్నారనీ,తమ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఎన్ని మండలాల్లో ఎన్ని నియోజకవర్గాల్లో తిరిగారని ప్రశ్నించారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆర్డర్స్ కాతర చేయకుండా వేలాదిమందినీ ఒకే దగ్గర చేర్చడం వలన కరోనా ప్రబలిన విషయం వాస్తవమని అన్నారు. ముదివర్తి పాలెం కాజ్వే నిర్మిస్తామని తమ నాయకులు ముత్తుకూరులో శంకుస్థాపన చేసి మొత్తలు గ్రామంలో టపాసులు కాల్చారని తమ నాయకులకు కాజ్వే సంగతి ఒకసారి గుర్తు చేయాలని డిమాండ్ చేశారు. వరద ముంపుకు గురైన ముదివర్తిపాలెంలో మొట్టమొదట తామే వెళ్లేమని తమ సొంత నిధులతో వారి అవసరాలు తీర్చమని. మీలాగా ఇసుక రీచ్ లు వేలం పాట పాడిన వారి దగ్గర చందాలు దండి ప్రజలకు ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయుకులు మునగాల రంగారావు, బొద్దుకూరు సుధీర్, రామచంద్రయ్య, జనార్ధన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులకు ఆశీర్వాదన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని బూదవాడ వైసిపి నాయకులు నన్నపు రెడ్డి నరసింహారెడ్డి, వేమలత దంప తుల కుమారుడు రాజశేఖర్ రెడ్డి, ప్రవళికల వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వ దించి శుభాభినందనలు తెలిపారు.ఆయన వెంట పలువురు నాయకులు కార్యకర్త లున్నారు.

విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-సంగం: పట్టణంలోని శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహి ంచారు. భక్తులు ముందుగా వినాయకుడు ,సుబ్రహ్మణ్య స్వామి ,వేణుగోపాలస్వామి ,మాలి కాపు రతమ్మ విగ్రహాలను ప్రతిష్టిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్య ప్ప స్వామివారిని దర్శించుకుని తీర్థప్ర సాదాలు స్వీకరించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వివరాలను అడుగుతున్న డిఎస్‌పి

ఆత్మహత్య కేసులో డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పల్లిపాలెం గ్రామంలో ఇటీవల భర్త పెట్టే వేధింపులు తట్టుకోలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి నివాసంలో గురువారం రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మి తల్లి శీనమ్మ చుట్టుపక్కల కుటుంబాల వారి దగ్గర ఉరి వేసుకుని ఆత్మహత్యకు ఎందుకు ప్రయత్నించిందో అనే వివరాలపై నిశిత పరిశీలన చేపట్టారు. అనంతరం ఆయన మతురాలి తల్లి దగ్గర పలు వివ రాలను సేకరించారు. కార్యక్రమంలో కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష నాగవల్లి పత్ర పూజ

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో చిలుక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాతః కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్య ంలో అభిషేక పూజలను సాంప్రదా య బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా స్వామి వారికి లక్ష నాగవల్లి పత్రాలతో సామూహికంగా మహి ళలచే పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. రుత్వికులు శ్రీకాంతాచార్యులు, రాఘ వాచార్యులు, సుబ్బయ్య స్వామి. నందకు మార్ స్వామి, ప్రసాద్స్వామి. జయప్రకా ష్స్వామి తదితరులు ఉన్నారు.

ఆడపడుచులకు అండగా జగనన్న

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పేదంటి ఆడపడుచుల తల్లిదండ్రులు వారి ఆడపిల్ల పెళ్లి గౌరవప్రదంగా జరిపించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారికి అండగా నిలవాలనే వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, షాదీతోఫాను అందచేస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా నాల్గవ విడత మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపి ల్లలకు వైఎస్సార్ కళ్యాణ మస్తు, మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీతోఫా ద్వారా ఆర్థిక సహాయం అందచేస్తున్నారని వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా జూలై నుండి సెప్టెంబర్‌లో వివాహం చేసుకున్న 10,511 మంది లబ్ధిదారులకు రూ.81.64 కోట్లు అందచేశారని, ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 46,062 జంటలకు రూ.348.84 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు.నెల్లూరు జిల్లాలో 486 జంటలకు రూ.387 లక్షలు అందచేయడం జరిగిందని వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అనంతసాగరం మండలంలో 10 జంటలకు, ఏఎస్ పేట 10, ఆత్మకూరు 11, మున్సిపాలిటి 2, చేజర్ల 4, మర్రిపాడు 9, సంగం 6 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా కింద నగదు అందచేయడం జరిగిందని వివరించారు.

గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సహాయం నగదును కూడా రెట్టింపు చేసి అందచేస్తుందన్నారు. ఈ ఆర్థిక సహాయం అందించేందుకు ఆడపిల్ల తప్పక 10వ తరగతి చదివి ఉండాలని, వయస్సు 18 సంవత్సరాలకు మించి ఉండాలని సూచించారన్నారు. జగనన్న ఏర్పాటు చేసిన నిబంధనల కారణంగా బాల్య వివాహాల నిర్మూలనతో పాటు ఆడపిల్లల చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా సాగుతున్నాయని తెలిపారు.

ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-వరికుంటపాడు: వర్షాధార పంటల సాగులో సేంద్రియ ఎరువుల వాడకంతో రైతులు అధిక దిగుబడి సాధించొచ్చు అని ఆత్మ డిడిఏజి శివన్నారాయణ పేర్కొన్నారు ఆయన గురువారం మండలంలోని విరువూరు గ్రామంలో శనగ పంట సాగు చేసే రైతులకు హైడ్రోజెల్, ట్రైకోడెర్మావిరిడి వాడకంపై క్షేత్రస్థాయిలో అవగాహన ప్రదర్శన కల్పించారు. ఎండు తెగుల నుంచి పంటను రక్షించు కోవచ్చన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. రవికుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు శారద, శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

పిచికారి చేస్తున్న అధికారి

ప్రచారం చేస్తున్న నాయకులు

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-కావలి: కావలి 6వార్డ్‌లో గురువారం జరిగిన "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ప్రజలు, వైసీపీ కార్యకర్తలు ఘనంగా హారతులతో, పూల వర్షం తో ఘనస్వాగతం పలికారు. అందులో భాగంగా 191వ రోజు పాల్గొన్న ఎం.ఎల్.ఎ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఇంటి, ఇంటికి తిరిగి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను గురించి ఆరా తీశారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎర్ర వెంకయ్య, కుందుర్తి కామయ్య, చందు, జనిగర్ల మహేంద్ర యాదవ్,కష్ణారెడ్డి,పొనుగోటి అనురాధ,వార్డు వాలంటీర్లు, గహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విదేశీ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-కోవూరు

బుధవారం రాత్రి 10 గంటలకు ప్రాంతంలో కోవూరు నేషనల్ హైవే ప్రవేట్ ట్రావెల్స్ బస్సులో అక్రమంగా తరలిస్తున్న 43 విదేశీ మద్యం బాటిళ్లను సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 4 లక్షల రూపాయలు ఉంటుందని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సిఐ నరహరి తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్‌గా విజయరాణి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి సబ్ రిజిస్ట్రార్‌గా విజయ రాణి బాధ్యతలు చేపట్టారు. గురువారం ఉదయగిరి సబ్ రిజిస్ట్రార్‌గా ఐ.విజయరాణి బాధ్యతలు చేపట్టగా సిబ్బంది ఆమెను పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ విధానం ద్వారా సకాలంలో రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తి చే స్తా వ మ న్నా ర ం. రిజిస్ట్రేషన్ దారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డాక్యుమెంట్లు త్వరగా అందేలా చర్యలు చేపడ తామన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు 25వ తేదీ వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇందుకూరుపేట తహశీల్దార్ సుబ్బయ్య పేర్కొన్నారు. గురువారం మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పపీడన ప్రభావం వలన మోస్తారు వర్షాల నుంచి అతి భారీ వర్షాలకు సూచనలు ఉన్నాయని, మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షితంగా ఉండాలన్నారు. చెట్లు పడిపోయిన ఇళ్లు పడిపోయిన వెంటనే స్థానిక వీఆర్వో సంప్రదించి తమకు తెలియజేయాలనీ వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. సముద్ర తీరం వెంబడి గాలులు తీవ్రంగా ఉంటాయని వేట నిషేధం అమలవుతుందని మత్స్యకారులు వేటకు వెళ్లలేదని తెలిపారు.

శిలాఫలకాన్ని ఢీకొన్న కారు నలుగురికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి శిలాఫలకాన్ని ఢీకొని చెట్లలోకి దూసుకెళ్లింది. దీంతో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ సంఘటన గురు వారం వేకువజామున మండల కేంద్రమైన వరికుంటపాడు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. అనంతపురం నుంచి ప్రకాశం జిల్లా కనిగిరికి వెళ్తున్న కారు వరికుంటపాడు సమీపంలోకి వచ్చేసరికి డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకోవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న శిలాఫలకాన్ని ఢీకొని చెట్లలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజు అయింది. ఎయిర్ బెలూన్లు తెరుచు కోవడంతో కారులో ఉన్న నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

డబుల్ ఎంట్రీల ఓటర్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు

ఓటర్ల జాబితాలో మతులు గానీ, డబుల్ ఎంట్రీ ఓటర్లు ఉంటే అటువంటి వాటిపై ప్రత్యేక దష్టి సారించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తొలగించేలా ప్రత్యేక దష్టి పెట్టాలని నుడా వైస్ చైర్మన్ కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాపిరెడ్డి అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన ఓటర్ల జాబితా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ పద్మజ, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు అవగాహన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని రాముడుపాలెం గ్రామంలో నాక్సా ఎంపేడ సంయుక్త ఆధ్వర్యంలో "యాంటీ మైక్రో బిఎల్ రెసిస్టెన్స్" గురించి ఆక్వా రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వైసీపీ మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాక్సా సీఈఓ డాక్టర్ టిజి మనోజ్ మాట్లాడారు.

దావా సమను (ఆర్డర్ 5 రూల్ 1మరియు 5)
మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 28/2022

గొలమారి క్రిష్ణారెడ్డి .... ప్లైంటిఫ్
వర్సెస్
వై.వెంకటపద్మావతి .... డిఫెండెంట్టు,

ప్రతివాది
వై.వెంకటపద్మావతి, భర్త: బుడిగి రామక్రిష్ణమూర్తి వయసు: 54 సంII, హిందూ, కరస్పాండెంట్: శ్రీసాయి విద్యానికేతన్, డోర్ నెం: 16-3-149-ఎ. రామలింగాపురం, మినీ బైపాస్ రోడ్డు, నెల్లూరు సిటీ, నెల్లూరు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం కోరుతూ అనగా నీవు వాది వద్ద 8-9-2019 తేదీన నీ వ్యాపార నిమిత్తం రూ. 40,00,000/- (నలభై లక్షల రూపాయలు) నగదు తీసుకుని బాకీపడి వాది పేర ప్రామిసరి నోటీ వ్రాయించి చెల్లించనందున పై నెంబరు దావాను పై కోర్టులో నీ పైన దాఖలు చేసి యున్నాడు. ఇందు విషయమై నీకు పలు పర్యాయములు దావా సమన్లు పంపగా అవినీకు ముట్టని కారణం చేత పేపరు దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 06-12-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఇందు విషయమై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 06-12-2023

వి.శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం.